
# తెర వెనుక...

**ఆదిత్య**



విక్కీ కారు షెడ్‌లో బెంజ్‌కారును రిపేర్ చేస్తున్నాడు. అతనికి చాలా హుషారుగా వుంది. కారు ఓనర్ పరమేశ్వరి బజాజ్, బిజినెస్ టైకూన్ మహేష్ బజాజ్ భార్య. ముంబాయిలో మెగా మాల్ ఓనర్ మహేష్ బజాజ్. అందుకే విక్కీకి ఉత్సాహంగా వుంది. అలాంటి గొప్ప వాళ్ల కారు తన షెడ్డుకు రావడం తన అదృష్టంగా భావించాడు విక్కీ. అందుకే మనసు పెట్టి చాలా శ్రద్ధగా రిపేర్ చేస్తున్నాడు. తన అసిస్టెంట్లు ఎంత మంది వున్నా వారెవ్వరికీ ఆ పని అప్పచెప్పకుండానే తనే స్వయంగా ఆ పని చేస్తున్నాడు.

## నేరము శిక్ష

మేడమ్ సాయంకాలం వస్తానంది. ఆమె వచ్చే లోపుగా కారు రిపేర్ పూర్తి చేసి రన్నింగ్ కండిషన్‌లో వుంచాలని విక్కీ ప్రయత్నం. చేస్తుండగానే సమయం సాయంత్రం నాలు గంటలయింది. కారు రెడీ చేసాడు. ఓసారి తనే స్వయంగా ట్రయిల్‌గా బండి నడిపి చూసాడు. అతనికి సంతృప్తిగా అనిపించిన తరువాత మేడం పరమేశ్వరికి ఫోన్ చేసి,

''మేడమ్.... మీ కారు రెడీ..'' అని చెప్పాడు. వెంటనే అవతల వైపు నుంచి-

''గుడ్.. ఓ పనిచెయ్. ఇక్కడ ఓ పార్టీలో బిజీగా వున్నాను. ఓ గంట తరువాత నేనే ఫోన్ చేస్తాను....'' అంటూ కట్ చేసింది మరో మాటకు అవకాశం లేకుండా.

ఇక చేసేదేమీ లేక మిగతా కార్ల పని చూడసా

గాడు. చీకటి పడింది. అతని అసిస్టెంట్లు సెలవు తీసుకున్నారు. విక్కీ ఒంటరిగా మిగిలిపోయాడు. రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో అతని సెల్ మోగింది.

''మిస్టర్ విక్కీ.... నేను గ్యారేజ్‌కు రాలేకపోతు న్నాను. నువ్వే కారు తీసుకొని తాజ్ షెరటాన్‌కు వచ్చేయ్. నీకోసం వెయిట్ చేస్తుంటాను...'' అని చెప్పి ఫోన్ కట్ చేసింది మేడమ్ పరమేశ్వరి.

పెద్ద వాళ్లతో వ్యవహారం. ఇక తప్పదనుకొని బెంజ్ కారేసుకొని తాజ్ హోటల్‌కు బయలుదేరాడు విక్కీ.

★ ★ ★

కారును పార్కింగ్ ప్లేస్‌లో వుంచి మేడంకై ఎదురుచూడసాగాడు విక్కీ.

సుమారు పదకొండు గంటల ప్రాంతంలో పర మేశ్వరి బజాజ్ తన స్నేహితురాళ్లతో హోటల్ నుంచి బయటకు రావడం కనిపించింది. అయితే ఆమె నడకలో మార్పు గమనించాడతను. ఆవిడ కొద్దిగా తూలుతూ నడుస్తూన్నట్లనిపించింది. డబ్బున్న కుటుంబాల్లో ఆడవాళ్లు తాగుతారని తెలుసుగాని, ఈరోజు ప్రత్యక్షంగా చూస్తున్నాడు.

పరమేశ్వరి కారు దగ్గరకి వస్తూనే.... ''హాయ్... విక్కీ వచ్చావా...? నాకు తెలుసు నువ్వు వస్తావని. నన్ను చూసిన మగాళ్లెవ్వరూ నేను పిలిస్తే రాకుండా వుండగలగడం అసాధ్యం...'' అంటూ తూలి పడ బోయింది. పక్కనే వున్న విక్కీ ఆమెకు ఆసరాగా నిల్చి గట్టిగా పట్టుకున్నాడు. పరమేశ్వరి కూడా అతన్ని మరింత గట్టిగా వాటేసుకొని–

''థ్యాంక్యూ...ఫర్ హగ్గింగ్ మీ... ఆడపిల్లని కౌగిలించుకోవడం ఇదే మొదటి సారా....'' అంటూ బిగ్గరగా నవ్వసాగింది పరమేశ్వరి బజాజ్.

విక్కీకి ఆ సిట్యూయేషన్ ఎంబ్రాసింగ్‌గా వుంది. చేతులు వదిలేస్తే ఆమె పడిపోతుంది. అలాగే నిల్చుంటే చూసే వాళ్లేమనుకుంటారోనని భయం.

ఇంతలో మేడమే చొరవగా...

''విక్కీ, నేనిప్పుడు డ్రైవింగ్ చేసే స్థితిలో లేను. నన్ను ఇంటి దగ్గర డ్రాప్ చేసి కారు తీసుకుని వెళ్లిపో. మార్నింగ్ డ్రైవర్‌ను నీ గ్యారేజ్‌కు పంపిస్తాను....'' అంటూ కారెక్కింది.

ఇక తప్పదు అనుకొని డ్రైవింగ్ సీట్లో కూర్చుని స్టార్ట్ చేశాడు విక్కీ.

పరమేశ్వరి ఇంచు మించు విక్కీ ఒళ్లోకి వాలి పోయి వుంది. అప్పుడు గమనించాడు పరమేశ్వరిని. బొడ్డు కిందికి వున్న స్పిన్ టైట్ జీన్స్, స్లీవ్‌లెస్ టీ షర్ట్ మోస్ట్ అల్ట్రామోడ్రన్ హెయిర్ స్టయిల్‌తో ఎలాంటి మొగాళ్లనైనా కవ్వించే లాగుంది.

నున్నటి భుజాల స్పర్శ వింతగా వుంది విక్కీకి. ఆ పళంగా పరమేశ్వరి బూరెల్లాంటి బుగ్గల్ని కసు క్కున కొరకాలనిపించినా అతికష్టం మీద కంట్రోల్ చేసుకున్నాడు. అతని అవస్థను గమనించిన పరమే శ్వరి హస్కీగా నవ్వుతూ..

''యూ ఆర్ సో హ్యాండ్‌సమ్... నాతో స్నేహం చేస్తావా..? ఈ విషయం ఎవ్వరికీ తెలియనివ్వ నులే... ఆఖరికి మా ఆయన మహేష్ బజాజ్‌క్కూడా...''

ఆ మాటలు వింటూనే అతని గుండె వేగం హెచ్చింది. అతని ప్రమేయం లేకుండానే ఎక్సిలేట ర్‌ను కాలు బలంగా నొక్కింది. స్పీడో మీటరు నూట ఇరవై చూపిస్తోంది. ఆ వేగానికి అంత వరకు తూలుతున్న పరమేశ్వరి లేచి తాము ఎక్కడు న్నామో చూసింది.

''ఏయ్... విక్కీ, ఆ కనపడే బిల్డింగే మాది..'' అనేసరికి సర్రుమంటూ కారును ఆపాడు.

బిల్డింగ్ ముందు ఆగిన కారును చూస్తూనే వాచ్‌మెన్ రాంసింగ్ గేటు తెరిచాడు.

పరమేశ్వరి కారు దిగి విక్కీ చెయ్యి గట్టిగా నొక్కుతూ, ''రేపు ఫోన్ చేసి వస్తా.... బై'' అంటూ వెళ్లిపోయింది.

కారు తీసుకొని వెనక్కితిరిగాడు విక్కీ.

★ ★ ★

మరునాడు ఉదయం లేచిన విక్కీకి రాత్రి జరి గిందంతా ఓ కలలా అనిపించింది. కానీ గ్యారేజిలో వున్న ఎర్రరంగు బెంజి కారు చూస్తూ నిజమే అని పించింది. కారు డోర్ తెరచి చూశాడు. ముందు సీట్లో లేడీస్ వ్యానిటీ బ్యాగ్ కనిపించింది. బ్యాగ్ తెరిచి చూసాడు. ఒక్క క్షణం గుండె ఆగినట్లనిపించింది. వెయ్యిరూపాయల కట్టలు నాలుగయిదు అందులో కనిపించాయి. అంటే సుమారు అయిదు లక్షల రూపాయలు. ఓ గాడ్ అనుకుంటుంటే అతని సెల్ మోగింది. ఆ నంబర్ పరమేశ్వరిది. స్విచ్ ఆన్ చేసి...

''గుడ్ మార్నింగ్.... మేడమ్...'' అంటూ విష్ చేశాడు. వెంటనే కారులో వున్న బ్యాగ్, అందులోని డబ్బు గురించి తెలిపాడు. అది వింటూనే..

''బుద్ధూ.... ఆ డబ్బు కావలిస్తే నువ్వే వుంచే సుకో. కాని ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు మా ఇంటికి వచ్చేసెయ్. నీకోసం సర్‌ప్రయిజింగ్ గిఫ్ట్ ఎదురుచూస్తోంది. ఏవిటది... ఎక్కడిది? లాంటి వెర్రి మొర్రి ప్రశ్నలు వేయక బుద్ధిమంతుడిలా వచ్చేయ్....'' అంటూ ఫోన్ కట్ చేసింది పరమేశ్వరి.

అంతా అయోమయంగా వుంది విక్కీకి. ఒక్క సారి కళ్లముందు పరమేశ్వరి అందాలు మెరిశాయి. ఆడవాళ్ల మాటలు ఆమాత్రం అర్థం చేసుకోలేని అమాయకుడు కాదు విక్కీ.

★ ★ ★

కాలింగ్ బెల్ మోగగానే తలుపు తెరిచి విక్కీని ఆహ్వానించింది పరమేశ్వరి. ఉల్లిపొరలాంటి పల్చటి నైటీలో మెరిసిపోతోంది ఆమె.

విక్కీని చూస్తూనే చొరవగా మీదకు లాక్కుంది. కౌగిట్లో ఉక్కిరిబిక్కిరి చేసింది.


విక్కీనే ''మేడమ్.. సార్ వస్తారేమో....'' అన్నాడు భయంగా.

''పిచ్చివాడా ఆ మాత్రం జాగ్రత్త తీసుకోనా ఆయన రెండు గంటల ఫ్లైట్‌కు కలకత్తా వెళ్లాడు'' అని చెప్పి బెడ్‌రూమ్‌కు దారితీసింది.

విక్కీని కూర్చోబెట్టి ''నీకేదన్నా డ్రింక్ తెస్తా'' అంటూ కిచెన్‌లోకి వెళ్లింది. గ్లాసులో ద్రాక్షరసం పట్టుకొచ్చింది.

''పాల గ్లాసుతో రావడం పాతకాలం ఆచారం. ఇలా గ్రేప్ వైన్‌తో రావడం న్యూ ఫ్యాషన్ కదూ...'' విక్కీని ఒళ్లో పడుకోబెట్టుకొని వైన్ తాగించసాగింది. కండలు తిరిగిన విక్కీ గుండె దడదడలాడింది. వైన్ మహత్యమేమో కానీ అంతవరకూ వున్న బెరుకు పోయి ఉత్సాహం ఉరకలు వేసింది. గ్లాస్ పక్కన పెడుతూ..

''నాక్కావలసింది ఈ రసం కాదు...''



# కార్ల పిచ్చిలో లారాదత్తా



కార్లంటే అబ్బాయిలు మోజు పడడం మామూలే! అదే అమ్మాయిలు మోజు పడితే... ప్రత్యేకించి చెప్పుకుంటాం. అందులోనూ హీరోయిన్లు మోజు పడుతున్నారని తెలిస్తే అది వార్తే! అసలు సంగతి ఏంటంటే...లారాదత్తాకి రకరకాల అందమయిన కార్లన్నా, ఫాస్టెస్ట కార్లన్నా మహా పిచ్చట! సిటీకి కొత్త మోడల్ కారొచ్చిందంటే చాలు! లారా పరుగెత్తుకుని వెళ్ళి దాన్ని సొంతం చేసుకుంటుంది.'కార్లంటే నాకు చాలా ఇష్టం! కొత్త కారు కొనడం అంటే బలే సరదా! ఒకవేళ మార్కెట్‌లోకి వచ్చిన కొత్త కారు, అప్పటికే నా దగ్గరున్న కారు, సుమారుగా ఒకేలా ఉంటే, దాన్ని కొని నా ఫ్రెండ్స్‌కి గిఫ్ట్‌గా ఇస్తాను కాని కొనకుండా మాత్రం వదిలి పెట్టను' అంటోంది లారా. ఇది ఎంత వరకు నిజం అన్నది ఆమె ఫ్రెండ్సే చెప్పాలి!!

"మరి...."మూతి సున్నాలా చుట్టి అడిగింది ఆమె.

"అధరసుధారసము.." అంటూ ఆమె ఎర్రని పెదాల్ని అందుకున్నాడు. ఆమె అభ్యంతరం పెట్టలేదు. పైగా నిప్పును ఎగదోసేలా అతని పెదాల్ని కసుక్కున కొరికి 'మంచి రసికుడివే' అంటూ కవ్వించింది.

అలా ఇద్దరూ ప్రణయ రసాస్వాదనలో వుండగా ఎవరో తలుపు దబదబా బాదడం వినిపించింది. ఇదేంటి ఆదిలోనే హంసపాదు అనుకుంటూ తలెత్తి చూసాడు విక్కీ.

"నువ్వుండు... నే చూసొస్తా..." అంటూ డ్రెస్ సరిచేసుకొని తలుపు తెరిచింది. ఎదురుగా మహేష్ బజాజ్ అపర రుద్రుడిలా నిప్పులు చెరుగుతూ కనిపించాడు.

"ఏం జరుగుతోందిక్కడ? నీతోపాటు ఎవడున్నాడు... ఎన్నేళ్లుగా సాగుతోందీ నాటకం..." అంటూ అరవసాగాడు.

"మహేష్.... కూల్‌డౌన్... ఇక్కడ ఎవ్వరూ లేరు.." అంటూ బొంకింది పరమేశ్వరి.

మహేష్ అన్న పేరు వింటూనే విక్కీకి గుండె ఆగినంత పనయింది. బెడ్ మీంచి చటుక్కున లేచి, డ్రెస్ వేసుకున్నాడు.

"నన్ను చూడనీ...." అంటూ పరమేశ్వరిని తోసుకుంటూ లోపలికొచ్చాడు మహేష్. తచ్చాడుతున్న విక్కీని చూస్తూనే 'యూ రాస్కెల్..' అంటూ కోటు జేబులోంచి రివాల్వర్ తీసి గురిపెట్టాడు.

"విక్కీ పారిపో" బిగ్గరగా అరిచింది పరమేశ్వరి.

ముందు తన ప్రాణాలను కాపాడుకోవడం ముఖ్యమనిపించి మహేష్ పైకి జంప్ చేసాడు విక్కీ. ఇద్దరూ పెనుగులాడసాగారు. కొంతసేపటికి 'ఢాం' అన్న శబ్దంతో ఆ బిల్డింగ్ మారు మోగింది.

★ ★ ★

"చెప్పు నువ్వెందుకు చేసావీ హత్య....." విక్కీని సూటిగా అడిగాడు ఎస్ఐ రాణాపాఠక్.

"లేదు ఎస్ఐగారూ... నేనీ హత్య చేయలేదు...' కళ్లనీళ్లు పెట్టుకుంటూ అన్నాడు విక్కీ.

"అసలు ఆ బంగాళాకి ఎందుకు వెళ్లావ్?"

"మేడమ్ రమ్మంటే వెళ్లాను."

ఆ మాట వింటూనే "బద్మాష్ ఒళ్లెలా వుంది.... ఆవిడ నిన్ను రమ్మనడం ఏమిటి? ఆవిడకు నువ్వెవరో తెలియదట. అసలు ఇంతకు ముందెప్పుడూ నిన్ను చూడలేదట.. నువ్వే ఆ బంగాళాలో ప్రవేశించి ఆమెను రేప్ చేయబోయావని... ఆ సమయంలో వచ్చిన ఆమె భర్త మహేష్ బజాజ్‌ను షూట్ చేసి పారిపోయావని... నీ మీద కంప్లయింట్ ఇచ్చింది." అన్న ఎస్ఐ రాణా మాట వింటుంటే నెత్తిన పిడుగు పడ్డట్లు ఫీలయ్యాడు విక్కీ.

"డబ్బున్న వాళ్లు ఏమైనా చేయగలరు సార్. ఇంక నేను చెప్పేది ఏముంది?" అంటూ వాపోయాడు. విక్కీ మాటల్లో నిజాయితీ ధ్వనించింది రాణాకు. "పోనీ అసలేం జరిగింది చెప్పు" అంటూ అనునయంగా అడిగే సరికి జరిగిందంతా పూసగుచ్చినట్లు చెప్పాడు విక్కీ.

"అలా జరిగిందా?" అంటూ ఒక్కసారి దీర్ఘాలోచనలో పడ్డాడు ఎస్ఐ రాణా.

అసలా టైంలో కలకత్తాకు ఎలాంటి ఫ్లైయిట్స్ లేవు. అంటే కావాలనే విక్కీని ఆ టైమ్‌లో బిల్డింగ్‌కు పిలిపించుకుంది. మహేష్ ఆ టైమ్‌కు వస్తాడని ఆమెకు తెలుసు. గదిలో జరిగిన సంఘర్షణలో రెండు బుల్లెట్లు సోఫాలో దిగబడ్డాయి. మహేష్ బజాజ్ బాడీలో దొరికిన బుల్లెట్ సోఫాలో దొరికిన బుల్లెట్లు మాచ్ అవలేదు. అంటే మూడోవ్యక్తి ఎవరో మహేష్‌ను షూట్ చేశారు. ఇదంతా పకడ్బందీగా నేరం తమ మీదకి రాకుండా తెర వెనుక నుంచి ఎవరో ఈ నాటకం ఆడారనిపించింది రాణాకు.

★ ★ ★

సెక్యూరిటీ గార్డ్ రాంసింగ్‌ను పిలిచి "ఆ హత్య జరిగిన రోజు నువ్వు డ్యూటీలో లేవా....?" అడిగాడు ఎస్ఐ రాణా.

'ఆ రోజు అమ్మగారు వెళ్లిపొమ్మన్నారండి. నేను వెళ్లనంటే నా చేతిలో అయిందొందలుంచారు.." చెప్పాడు రాంసింగ్.

పరమేశ్వరి సెల్‌ఫోన్ కాల్ రిజిష్టర్ చెక్ చేశారు. ఆఖరి కాల్ నంబర్ ప్రకాష్ మహాజన్‌ది. అతను మహేష్ బజాజ్ ఆఫీసులో మేనేజర్. అతని గురించి ఆరా తీస్తే రెండురోజులుగా తాను ముంబాయిలో లేడని పూనా వెళ్లాడని తెలిసింది.

★ ★ ★

వాళ్లిద్దరి మొహంలో ఆనందం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అతన్ని ముద్దులతో ముంచెత్తింది ఆమె. 'ఆ ముసలాడి పీడా విరగడయింది. ఇక మనిద్దరం హాయిగా ఉండొచ్చు కదూ..' ఒగలొలకబోస్తూ అడిగింది ఆమె.

'కొంచెం ఓపిక పట్టు. ఇంకా విక్కీగాడి శిక్ష ఖరారు కాలేదు. మన ప్లాన్‌లో పొరపాట్లేవీ లేవు కదా.." సిగరెట్ పొగ ఒదుల్తూ సాలోచనగా అన్నాడతను.

అప్పుడే తలుపు ధడాల్న తోస్తూ ఎస్ఐ రా ణా అక్కడ ప్రత్యక్షమయ్యాడు.

'నీ ప్లాన్‌లో రెండు పొరపాట్లు జరిగాయి. ఒకటి నీ రివాల్వర్‌లోని బుల్లెట్లూ, మహేష్ బాడీలోని బుల్లెట్లు ఒక్కటేకావడం, రెండు నువ్వు ఆరోజు ముంబాయిలో లేవు. పూనాలో వున్నానన్నావు. ఆరోజు ఇక్కడే సిల్వర్ సాండ్ లాడ్జిలో వున్నావు. అక్కడ నువ్వు నీ క్రెడిట్ కార్డుతో పేమెంట్ చేసావు ఇదిగో కౌంటర్ ఫాయిల్స్.... ఈ సాక్ష్యాలు చాలా ఇంకా కావాలా మిస్టర్ ప్రకాష్ మహాజన్.

మీరిద్దరూ ఒక్కటవ్వడానికి విక్కీని ఉచ్చులోకి దింపారు. మహేష్, విక్కీ ఘర్షణ పడుతుంటే అదే బెడ్‌రూమ్‌లో తెరవెనుక వున్న నువ్వు మహేష్‌ను షూట్ చేసావు."అంటూ వివరించేసరికి తెల్లమొహం వేసారు పరమేశ్వరి, ప్రకాష్‌లు. ఇద్దరినీ అరెస్ట్ చేసారు.

విక్కీ నిరపరాధిగా బయటపడ్డాడు.

★